TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 46 శుక్రవారం, మార్చి 13, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే..

# హాలీవుడ్ వచ్చినట్లే

- ఫ్యూచర్ సిటిలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం పెట్టుకుంటామంటే స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ
- నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసా




**హైదరాబాద్, మార్చి 12 :** నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఈరోజు (గురువారం) ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ శ్రీ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. చిత్రరంగంలో అనేక మార్పులు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై

# దృష్టి సారించాలి



**ఖమ్మం జిల్లా, మార్చి 12 :** ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకే రాజకీయాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రతినిధులేనని పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. (గురువారం) ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఆ బాధ్యత మనపై ఉంది.తమ ప్రభుత్వం 6 తేదీ నుంచి 99 రోజుల పాటు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా ఆ వ్యక్తి ఉంటే గ్రామం అభివృద్ధి జరిగిందని చెప్పుకునేలా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. అధికారులు కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు వారు ఉన్నప్పుడు మంచి పనులు జరిగాయని ప్రజలు చెప్పుకోవాలన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత మనపై ఉందని చెప్పుకొచ్చారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో నిధులు వచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు అభివృద్ధి పనుల కోసం నిధులు మళ్లీ వస్తాయని.. వచ్చిన నిధులను ప్రణాళికబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడేలాగా వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు.నిధులను సద్వినియోగం చేసుకోవాలి.సర్పంచ్‌లకు మునుపే ట్రైనింగ్ ఇచ్చారని, వారి విధులు ఏంటి, మీరు ఎలా పని చేయాలనే విషయాలు ఇప్పటికే అర్థమై ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వేసవిలో తాగునీరు సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని ఆదేశించారు. ఏ గ్రామ పంచాయతీకి అత్యధిక నిధులు వచ్చాయో ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యం అయ్యేలా పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## గ్యాస్ కొరత పరిస్థితి చేయి దాటి

# పోకుండా ఉండేందుకే



**హైదరాబాద్, మార్చి12:** తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తమని తెలిపారు.రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం.. సరఫరా ఏ మేరకు ఉంది. గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.మరో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

## తెలంగాణలో

### ఒంటిపూట బడులు



**హైదరాబాద్ :** పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఒంటిపూట బడులు ప్రారంభించాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 24 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. ఒంటిపూట బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి.ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు - ఏప్రిల్ 24 వరకు కొనసాగనున్న ఒంటిపూట బడులు - ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కొనసాగనున్న పాఠశాలలు

# కోకాపేటలో అల్లు సినిమాస్

### ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కోకాపేట :** కోకాపేటలో అల్లు సినిమాస్‌ను ఆసియాలోనే అతి పెద్ద డాల్బీ స్క్రీన్ కలిగిన మల్టీప్లెక్స్‌గా రూపొందించారు. అల్లు సినిమాస్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. రేవంత్‌రెడ్డికి సినీనటుడు అల్లు అర్జున్ స్వాగతం పలికారు. అల్లు సినిమాస్‌లో అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాళులు అర్పించారు. అల్లు సినిమాస్‌లో ఏర్పాట్లను సీఎంకు అల్లు అరవింద్, అల్లు అర్జున్ వివరించారు. అల్లు సినిమాస్‌లోని స్క్రీన్లను రేవంత్‌రెడ్డి పరిశీలించారు. డాల్బీ విజన్ స్క్రీన్‌లో అల్లు అర్జున్‌తో కలిసి సినిమా చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకులు, నిర్మాతలు, నటీనటులు పాల్గొన్నారు.ధురంధర్ 2, ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాల సందడి : నేడు లాంఛనంగా ప్రారంభమయిన అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్‌లో ఉగాది పండగ సందర్భంగా ఈ నెల 19 నుంచి సినిమాలు ప్రదర్శించనున్నట్లు సమాచారం. ఇందులో 4 స్క్రీన్లు ఉండగా స్క్రీన్ 1లో డాల్బీ విజన్ ఉంది. శుక్రవారం (మార్చి 13) నుంచి 'బుక్ మై షో' ద్వారా ఆన్‌లైన్ బుకింగ్స్ ఓపెన్ చేయనున్నట్లు అల్లు సినిమాస్ ప్రకటించింది. ఇందులో తొలుత ధురంధర్ 2, ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాలు సందడి చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్ సమీపంలోని కోకాపేటలో అల్లు సినిమాస్ డాల్బీ థియేటర్ నిర్మించారు. తెలుగు రాష్ట్రాల్లో నిర్మించిన మొదటి డాల్బీ థియేటర్ కాగా, దేశంలో మూడోది. 4 స్క్రీన్లతో అల్లు సినిమాస్‌ను అల్లు అరవింద్ నిర్మించారు.

# ఢిల్లీ మద్యం కేసు

## కవితకు సీబీఐ నోటీసులు



**హైదరాబాద్, మార్చి 12 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సీబీఐ అధికారులు (గురువారం) నోటీసులు జారీ చేశారు. కవితతో పాటు అరుణ్ రామచంద్ర, అభిషేక్ బోయిన్‌పల్లి, శరత్ రెడ్డి, మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిలకు ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఇదే కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కవితకు క్లీన్‌చిట్ ఇచ్చినప్పటికీ, ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలోనే సీబీఐ అధికారులు మళ్లీ రంగంలోకి దిగడం గమనార్హం.కవిత అనారోగ్యంతో ఉండటంతో ఆమె భర్త అనిల్‌కి నోటీసులు అందజేశారు. ఈ నెల 16వ తేదీన ఢిల్లీ హైకోర్టులో విచారణ ఉందని సీబీఐ అధికారులు తెలిపారు. ఇప్పటికే ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ నోటీసులపై కవిత అనుచరులు తీవ్రంగా స్పందించారు. ఒకసారి కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చిన తర్వాత మళ్లీ నోటీసులు ఇవ్వడం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపించారు. చట్టంపై తమకు గౌరవం ఉందని, నిజం గెలుస్తుందని కవిత మొదటి నుంచి చెబుతున్నారని అన్నారు. ఈ నోటీసులకు కూడా చట్టబద్ధంగానే సమాధానం ఇస్తామని కవిత అనుచరులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసు ఢిల్లీ హైకోర్టు పరిధిలో ఉన్నందున, మార్చి 16వ తేదీన జరిగే తదుపరి విచారణ అత్యంత కీలకం కానుంది. క్లీన్‌చిట్ నిలబడుతుందా లేదా మళ్లీ విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందా అనేది వేచి చూడాలి.

## పనితీరు మారకపోతే కఠిన

# చర్యలు తప్పవు



**అమరావతి, మార్చి 12:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రెండో రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ముఖ్యంగా మంత్రులు, జిల్లా కలెక్టర్ల పనితీరు, ప్రజలతో వారు వ్యవహ రించే తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిపాలనలో పాత పద్ధతులు ఇకపై సాగవని, ప్రజల పట్ల అధికారుల ఆటిట్యూడ్ (వైఖరి) కచ్చితంగా మారాలని ఆయన గట్టిగా హెచ్చరించారు.ప్రజలు లేదా పెట్టుబడిదారులు తమ సమస్యల మీద కార్యాలయాలకు వచ్చినప్పుడు అధికారుల నుంచి నిర్లక్ష్యపు సమాధానాలు రాకూడదని సీఎం స్పష్టం చేశారు. "మాకు టైం లేదు.. బయట వెయిట్ చేయండి.. తర్వాత చూద్దాం" అనే మాటలు ఇక వినిపించకూడదని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆఫీసులకు వచ్చే వారికి గౌరవం ఇవ్వాలని, వారికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు చాలా కీలకమని, ఇన్వెస్టర్లను సాదరంగా ఆహ్వానించి వారికి అవసరమైన సాయం అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే అతిపెద్ద ఆస్తి అని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి జిల్లాలో ఉన్న మార్కెటింగ్ అవకాశాలను గుర్తించి, రైతన్నకు మేలు జరిగేలా చూడాలని కోరారు. వ్యవసాయానికి అవకాశం లేని ప్రాంతాల్లో పర్యాటక రంగం మరియు చిన్న తరహా పరిశ్రమల పై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల వారీగా ఉన్న వనరులను బట్టి కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని, అప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పుంజుకుంటుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు.చివరగా, రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను స్వయంగా తెలుసుకోవాలని, కేవలం ఫైళ్లకే పరిమితం కాకుండా ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సమావేశం ద్వారా చంద్రబాబు

## ఏపీ పారిశ్రామిక ప్రగతిలో

# మరో అడుగు



**అమరావతి, మార్చి 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె వద్ద 'సాగర్ డిఫెన్స్' సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ షిప్ యార్డుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టు ఒక ప్రత్యేకతను సంతరించుకుంది, ఎందుకంటే ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి 'అటానమస్ మారిటైం షిప్ యార్డు'. అంటే ఇక్కడ అత్యాధునిక సాంకేతికతతో నడిచే మానవరహిత నౌకలను తయారు చేస్తారు. కేవలం ఐటీ రంగమే కాకుండా, రక్షణ మరియు తయారీ రంగాల్లో కూడా ఏపీని ప్రపంచ స్థాయి హబ్‌గా మార్చాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది.ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవ కాశాలు లభించనున్నాయి. మొదటి దశలో సుమారు 45 కోట్ల రూపాయల పెట్టుబడితో పనులు ప్రారంభమవుతున్నాయి. దీని వల్ల ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 750 మందికి పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అత్యుత్తమ యుద్ధ నౌకలు, సాంకేతిక నౌకలు ఇక్కడ తయారవుతాయి. ఇది నెల్లూరు జిల్లా పారిశ్రామిక ముఖచిత్రాన్నే మార్చివేయడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మంచి ఊతాన్ని ఇస్తుందని నిపుణులు భావిస్తున్నారు.శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ, ఏపీని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా జువ్వలదిన్నె పోర్టును ఆధారంగా చేసుకుని ఈ ప్రాంతాన్ని ఒక భారీ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులను పూర్తి చేసి, వీలైనంత త్వరగా ఉత్పత్తిని ప్రారంభించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ షిప్ యార్డు ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ స్థాయిలో మారుమోగనుంది.

# జోయాలుక్కాస్ వరంగల్ లో అద్భుతమైన షోరూమ్‌లను ప్రారంభించి తమ ఉనికిని మరింత బలోపేతం చేసింది.

**వరంగల్, 12 మార్చి 2026:** ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో వరుసగా మూడు రోజుల్లో నాలుగు కొత్త షోరూమ్‌ల ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది, ఇది భారతదేశంలో వారి విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయి.

కొత్తగా ప్రారంభించే వాటిలో వరంగల్‌లో రెండవ షోరూమ్ మార్చి 12, గురువారం ఉదయం 11 గంటలకు, విజయనగరంలో సరికొత్త షోరూమ్ మార్చి 13న ఉదయం 11 గంటలకు, శ్రీకాకుళంలో శుక్రవారం, మార్చి 13న సాయంత్రం 5 గంటలకు మరియు గుంటూరులో రెండవ షోరూమ్ మార్చి 14, శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించబడతాయి. ఈ వేగవంతమైన విస్తరణ ప్రాంతంలో పెరుగుతున్న కస్టమర్ డిమాండ్‌ను అందుకోవడానికి బ్రాండ్ యొక్క బలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది.

జోయాలుక్కాస్ యొక్క ప్రత్యేకమైన రిటైల్ భావనకు అనుగుణంగా, కొత్తగా ప్రారంభించిన ప్రతి షోరూమ్‌ను ఆధునిక ఇంటీరియర్‌లు, విశాలమైన లేఅవుట్‌లు మరియు అత్యుత్తమ సౌకర్యాలతో వినియోగదారులకు సులభమైన మరియు సౌకర్యవంతమైన షాపింగ్ అనుభూతిని అందించేలా రూపొందించారు. వినియోగదారులు ఒకే చోట బంగారం, వజ్రాలు, విలువైన రాళ్ళు, ప్లాటినం మరియు వివాహ ఆభరణాల విస్తృత శ్రేణిని చూడవచ్చు. వ్యక్తిగతీకరించిన సేవల ద్వారా




ప్రపంచవ్యాప్తంగా ఈ బ్రాండ్ గుర్తింపు పొందింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, జోయాలుక్కాస్ మార్చి 29 వరకు మాత్రమే, తయారీ ఛార్జీలపై ఫ్లాట్ 40% తగ్గింపుతో ఒక పరిమిత కాలపు ప్రారంభ ఆఫర్‌ను అందిస్తోంది, వినియోగదారులకు అద్భుతమైన విలువతో శాశ్వతమైన ఆభరణాల సృష్టిలో పెట్టుబడి పెట్టడానికి ఒక ఆకర్షణీయమైన అవకాశాన్ని కల్పిస్తోంది. థామస్ మాథ్యూ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొత్త ప్రారంభోత్సవాల గురించి ప్రకటిస్తూ, "ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో 3 రోజుల్లో నాలుగు కొత్త షోరూమ్‌లను ప్రారంభించడం ద్వారా మా ఉనికిని మరింత బలోపేతం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. మా వినియోగదారుల నిరంతర విశ్వాసం మరియు ఆదరణ మా వృద్ధికి చోదక శక్తిగా ఉన్నాయి. ప్రతి షోరూమ్‌ను అత్యుత్తమ నాణ్యత, వినూత్న డిజైన్‌లు మరియు శ్రద్ధగల సేవ కలయికతో ప్రపంచ స్థాయి నగల కొనుగోలు అనుభవాన్ని అందించడానికి జాగ్రత్తగా రూపొందించబడింది. వినియోగదారులకు స్వాగతం పలకడానికి మరియు ఈ ప్రత్యేక మైలురాయిని కలిసి జరుపుకోవడానికి మేము ఎదురుచూస్తున్నాము."ఈ కొత్త చేర్పులతో, జోయాలుక్కాస్ తన అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన నగల అనుభవాన్ని ముఖ్యమైన మార్కెట్‌లలోని వినియోగదారులకు మరింత చేరువ చేస్తూ, ఈ ప్రాంతంలో అత్యంత విశ్వసనీయమైన నగల వ్యాపారులలో ఒకటిగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది.

## అయిజ మున్సిపాలిటీలో ఉత్తనూర్ చౌరస్తాలో నూతనంగా దీఖవీ మార్ట్ షాప్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



తూముకుంట క్యాషారం పిలుపుమేరకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై దీఖవీ మార్ట్ షాప్ ను రిబ్బన్ కటింగ్ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి పులికల్ చిన్న హనుమంతు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు గౌడ్, నంద్యాల శీను ,డిష్ భాష ,వీరయ్య చారి తూముకుంట కేకే, భాష, కొండన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ పాల్గొన్నారు..

# టీజీ పి ఎస్ సి ద్వారా వెంటనే సర్వేయర్ పోస్టులను భర్తీ చేయాలి.

**పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. టీజీపీస్సి ద్వారా వెంటనే సర్వేర్ పోస్టులను భర్తీ చేయాలని డిమండ్ చేస్తున్నాము. బి .టెక్ , ఎం .టెక్ చేసి కూడా మేము లక్షలు పెట్టి కుటుంబం వదిలి చాలీ చాలని జీతంతో మేము చదివిన చదువుకు సంబంధం లేకుండా వేరే పనులు చేస్తున్నారు. మన తెలంగాణలో ఇప్పటి వరకు గవర్నమెంట్ సర్వేయర్ల కొరతా చాలా ఉంది ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోన్ని మా సమస్యలు పరిష్కరిస్తుందని ఎదురుచూస్తున్నాము.ప్రభుత్వం రాక ముందు ఎన్నో హామీలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అనేక ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న క్రమంలో సర్వే నోటిఫికేషన్ మాత్రం తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారు కావున లక్షల్లో డబ్బులు వెచ్చించి సివిల్ సర్వేర్లుగా లక్షల్లో అభ్యర్థులు



నిరుద్యోగులుగా మారిపోయారు. గెలవక ముందు హామీలు ఇచ్చి గెలిచాక హామీలను మురికి కాలువలో తొక్కేస్తున్నారు . బి టెక్ ఎం టెక్ లు. చేసి మేము. ఆటోలు, క్యాబ్ లు, జొమాటోలో, షాపింగ్ మాలో, అడ్డ మీద లేబర్ పనులు, కాల్ సెంటర్లో, హోటల్లో, కిరాణా షాప్ లో, పెయింటింగ్ పనులు, వ్యవసాయం,చేస్తున్నం. ప్రభుత్వం ఇప్పటికైనా మేము చదివిన చదువుకి ాంజూంఎ నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలోభూత్పూర్ అశోక్, ఓబులేష్, కేశవ్, అశోక్, రాము, క్రాంతి, పరుశురాం, ఆనంద్, పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ ఈసం కళ్యాణి

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి** స్థానిక మండలంలోని లోతువాగు గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొన్ని ఏరియాలలో విద్యుత్ స్తంభాలు లేక చీకటిలో చాలా ఇబ్బందులు పడుతున్నాం అని ప్రజల సమస్యలు తెలుసుకొని గెలిచిన వెంటనే సర్పంచ్ ఈసం కళ్యాణి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి స్పందించ ాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులను



ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ రఘురామయ్య, ఏఈ శ్రీకాంత్, లైన్మెన్ రాధాకృష్ణ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పేద ప్రజల కష్టాలు చూసి చలించి పోయిన అధికారులు గురువారం రోజు కరెంటు పోల్స్ వేసి లైన్ లాగడం జరిగింది. సర్పంచ్ ఈసం కల్యాణ వెంటనే వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.పేద ప్రజల కష్టాలు చూసి వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారుల తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కారం అయ్యేలా కృషి చేసిన ఎమ్మెల్యే, సాబీర్ పాషా లకు, విద్యుత్ శాఖ అధికారులకు, సర్పంచ్ ఈసం కళ్యాణి మరియు బాధిత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకూబ్ పాషా, ప్రశాంత్ నగర్ వార్డ్ నెంబర్ బిల్లా, సిపిఐ నాయకులు ఈసం రాము, మెరుపు,రమేష్,సాదిక్,నయీమ్,రేష్మ,తాహెరా,శర్మ,తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఎమ్మెల్యేల సమావేశం,నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్ గారి దృష్టికి పలు అంశాలు.





**:సంగారెడ్డి, మార్చ్ 12,మన మహతి న్యూస్** :సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారి దృష్టికి ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ గారు, మాణిక్ రావు గారు తీసుకెళ్లారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారితో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను మరియు పెండింగ్ పనులను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రస్తావించిన ముఖ్య అంశాలు ఇవీ:ఆరుట్ల, రాజంపేట్, సదాశివపేట, పెద్దాపూర్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ల పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారుఎండాకాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.చిమ్నాపూర్ గ్రామంలో పాఠశాల భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని, భవన నిర్మాణానికి దాతలు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ గారికి వివరించారు.సంగారెడ్డి, సదాశివపేట మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.సంగారెడ్డి బైపాస్‌లో నిర్మాణంలో ఉన్న 80 అడుగుల రోడ్డు పనులు నాణ్యత లేకుండా నిదానంగా సాగుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కోరారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో రూ.44 కోట్లు, సదాశివపేట మున్సిపాలిటీలో రూ.8.50 కోట్లతో అమృత్ స్కీమ్ కింద మంజూరైన పనులు టెండర్ అయినప్పటికీ పనులు పూర్తి కాలేదని, వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారు.ల్యాండ్ పూలింగ్ కింద ఇంద్రకరణ్, కంది, ఆరుట్ల, ఫసల్వాది గ్రామాల రైతుల నుంచి తీసుకున్న భూములను ఇప్పటివరకు డెవలప్ చేయలేదని, రైతులకు ఇవ్వాల్సిన 600 గజాల ప్లాట్లను కూడా ఇవ్వలేదని తెలిపారు.బేగంపేట్ గ్రామంలో వాటర్ ట్యాంక్ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, స్థానిక సర్పంచ్ ఎంపీడీఓకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ గారు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చార్నుసంగారెడ్డిలో నిర్మాణంలో ఉన్న మినీ హజ్ హౌస్ పనులు పూర్తి కావడానికి ఇంకా రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు.

మాజీ సర్పంచ్‌లకు సంబంధించిన 15వ ఫైనాన్స్ కమిషన్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.హనుమాన్ నగర్‌లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సమాధుల కోసం కేటాయించిన స్థలంలో సరైన వసతులు లేవని, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ఎమ్మెల్యే గారు ప్రస్తావించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ జణజ చైర్మ్ కాసాల బుచ్చిరెడ్డి, సాయి గౌడ్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, పెన్నులు బహుకరణ



**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా.** మక్తల్ వాసవి క్లబ్ మరియు వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో మాగనూరు మండలం వడ్వాట్ గ్రామం లో ప్రాథమిక ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, పెన్నులు ఇవ్వడం జరిగింది. ఇట్టి జామెంట్రీ బాక్స్ దాత వాసవి క్లబ్ వి 108 ఏ డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ శ్రీ మన్నాని నాగరాజు సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది, అలాగే పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులకు మోటివేట్ చేస్తూ, నేటి బాలలే రేపటి పౌరులు అని, పరీక్షల్లో బాగా రానించి అటు పాఠశాలకు ఉపాధ్యాయులకు గ్రామ సర్పంచుకు తల్లిదండ్రులకు పేరు తేవాలని, భవిష్యత్తులో కాబోయే ఐపీఎస్,ఐఏఎస్, డాక్టర్ లు కావాలని కోరుతూ, జామెంట్రీ బాక్స్, పెన్నులు ఇవ్వడం జరిగింది.ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 550 వచ్చిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సిల్వర్ మెడల్ అందజేస్తానని మన నాగరాజు హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ, వనిత క్లబ్ అధ్యక్షులు కల్వల ప్రసన్న కిషోర్, ప్రధాన కార్యదర్శి నరహరి తిరుపాల్ శెట్టి ,కోశాధికారి తాళంపల్లి పవన్ ,మాజీ అధ్యక్షులు పాలుట్ల సుష్మ, క్లబ్ సభ్యులు చల్లా రూప ,శెట్టిజ్యోతి ,కొండ హరీష్ మరియు పాఠశాల అధ్యాపక బృందము. వడ్వాట్ గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ జి .రవీందర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి :

**నర్సాపూర్, మార్చి 12 :** అసెంబ్లీ సమావేశాల్లో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే సునితాలక్మారెడ్డి చర్చించి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నెలా 5వ తేదీలోపు గ్రీన్ ఛానెల్ ద్వారా వేతనాలు ఇస్తామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, జీతాల పెంపుదల, ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా సౌకర్యాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలల నుండి జీతాలు రాక కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు. మార్చి 17వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



సంఘం నాయకులు చంద్రయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఏహెచ్ఎస్ రేగళ్లలో సి.ఎస్, డి.ఓ, ఇన్విజిలేటర్ల సమావేశం

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి** క్ష్మీదేవి పల్లి మండలం ఏహెచ్ఎస్ రేగళ్లలో సి.ఎస్, డి.ఓ మరియు ఇన్విజిలేటర్ల సమావేశం ఎంఇఓ కృష్ణయ్య నిర్వహించారు. ఈ సమావేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ చిన్న రామ్మూర్తి, డి.ఓ ఎస్కే అమీరుద్దీన్ మరియు ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు, మార్గదర్శకాలను



అధికారులు వివరించారు. పదో తరగతి పరీక్షలు పకడ్బంధిక నిర్వహించాలని ఎంఈఓ అన్నారు.

# పాల్వంచ 38 వ డివిజన్ లో జోరుగా పారిశుధ్య కార్యక్రమాలు .. కార్పొరేటర్ మధుచంద్.



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** 12-03-2026 న పాల్వంచ పట్టణంలోని 38వ డివిజన్‌లో పలు కాలనీల్లో వెలగని వీధి దీపాల స్థానంలో కొత్త లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని అలాగే పలు ప్రాంతాల్లో డ్రైనేజీల్లో క్లీనింగ్ పనులు చేపట్టి,డ్రైనేజీలను శుభ్రపరచడం జరుగుతుందని,తన దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే స్పందించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ తెలిపారు .డివిజన్ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని,చెత్తను మురికి కాలవల్లో వేయకుండా ఇంటి ముందుకు వచ్చే మున్సిపాలిటీ వాహనానికి ఇవ్వాలని,ప్రజల ఆరోగ్యం,పరిశుభ్రత మరియు భద్రత దృష్ట్యా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అని మధుచంద్ తెలియ చేశారు.

# శ్రీరామనవమి ముందే భద్రగిరి మార్ట్ ప్రారంభానికి సన్నాహాలు: ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఎఎస్

### - గిరిజన ఉత్పత్తులకు మార్కెట్... భద్రగిరి మార్ట్ త్వరలో ప్రారంభం



**మన మహతి న్యూస్ పాల్వంచ, మార్చి 12**భద్రాచలం పట్టణంలో త్వరలో ప్రారంభించనున్న గిరి మార్ట్ కోసం గిరిజన ప్రాంతాల్లో సహజంగా లభించే ఆర్గానిక్ నిత్యవసర వస్తువులను సేకరించేందుకు పరిశీలనలు చేపడుతున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.గురువారం పాల్వంచ మండలం పేట చెరువు గ్రామంలో ఉన్న చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రయర్స్ కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడ తయారవుతున్న ఆర్గానిక్ ఉత్పత్తులు, కౌజు పిట్టల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీరామనవమి ముందు భద్రగిరి మార్ట్‌ను ప్రారంభించి గిరిజనుల సాంప్రదాయ ఉత్పత్తులు, తృణధాన్యాలు, కిరాణా సామాన్లు, స్వీట్లు, నూనెలు, పచ్చళ్ళు, జ్యూట్ బ్యాగ్స్, వెదురు వస్తువులు తదితరాలను వినియోగదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అలాగే ఎస్‌హెచ్‌జి మహిళలు, గిరిజన చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తులను గిరి మార్ట్‌కు సరఫరా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ముస్తఫా నగర్ ,ఖమ్మం త్రీ లోటస్ బ్రాంచ్ లో ఐ ఎన్ టి ఎస్ ఓ ఫైనల్ లెవెల్ రిజల్ట్స్ వచ్చాయి .





**ఖమ్మం :** అందులో భాగంగా ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు 138 మంది విద్యార్థులు అర్హత సాధించారు.ఇందులో భాగంగా 8వ తరగతి చదువుతున్న షేక్ ముజామిల్ అబిద్ మొదటి బహుమతిని ట్యాబ్ గా పొందాడు. ఇందులో భాగంగా సెకండ్ ప్రైజ్ గోల్డ్ మెడల్ ప్లస్ మెరిట్ సర్టిఫికెట్లు రెండు , థర్డ్ ప్రైజ్ ప్లస్ గోల్డ్ మెడల్ ప్లస్ మెరిట్ సర్టిఫికెట్ రెండు , ఫోర్త్ ప్రైజ్ ప్లస్ గోల్డ్ మెడల్ ప్లస్ మెరిట్ సర్టిఫికెట్ రెండు , ఫిఫ్త్ ప్రైజ్ ప్లస్ గోల్డ్ మెడల్ ప్లస్ మెరిట్ సర్టిఫికెట్లు మూడు సర్టిఫికెట్ 40 మెడల్స్ 76 ,స్పెషల్ ప్రైజ్ ప్లస్ గోల్డ్ మెడల్స్ 12. వీరందరిని శ్రీ చైతన్య సంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మేడం గారు శ్రీధర్ సార్ గారు, డిజైన్ చేతన్ మాధుర్ గారు ,ప్రిన్సిపల్ శ్రీదేవి మేడం గారు , కోఆర్డినేటర్ కృష్ణారావు గారు , డీన్ ప్రవీణ్ గారు, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి మేడరు ప్రైమరీ ఇంచార్జ్ వినీత మేడం గారు , విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# రేగళ్ల పెద్ద తండా ఆశ్రమ పాఠశాలలో డ్రగ్స్ నివారణ అవగాహన కార్యక్రమం



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల పెద్ద తండా ఆశ్రమ పాఠశాలలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లక్ష్మీదేవి పల్లి ఎస్సై రమణారెడ్డి అధ్యక్షత వహించగా, హైదరాబాద్ యాంటీ డ్రగ్స్ విభాగానికి చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన విద్యార్థులు, యువతతో మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.గ్రామపంచాయతీ సర్పంచ్ లావుడ్య పూర్ణ మాట్లాడుతూ యువత డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ ప్రజా పాలన చేరాలి.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలి.

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.**

**ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక పై సంగారెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సు లో మంత్రి దామోదర్ రాజనర్సింహా తో కలిసి పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి.**








**సంగారెడ్డి,మార్చ్ 12,మన మహతి న్యూస్ :**తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సంగారెడ్డి జిల్లాలోని మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, గ్రామ పంచాయతీల సర్పంచులు మరియు మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లకు ఒక రోజు అవగాహన సదస్సు గురువారం జరిగింది. కంది మండల కేంద్రం లోని ఎల్‌ఎన్ కన్వెన్షన్ లో జరిగిన ఈ అవగాహన సదస్సు కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా 06.03.2026 నుండి 12.06.2026 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు ఈ కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం మరియు ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలపై. ప్రజా ప్రతినిదులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలని, కాంగ్రెస్ ప్రజా పాలన గడప గడపకు చేరాల ని అందుకు ప్రజా ప్రతినిధులందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రభుత్వ పథకం మహిళల పేరు మీదే మంజూరు అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కు పెద్ద పీట వేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, సంగారెడ్డి జిల్లా లోని సర్పంచ్ లు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.నర్సింగ్ కళాశాల విద్యార్థుల కోసం బస్ వితరణసంగారెడ్డి పట్టణం లోని మెడికల్ కళాశాల అనుబంధంగా ఉన్న నర్సింగ్ కళాశాల విద్యార్థుల కోసం తోషిబా సంస్థ తన సీఎస్సార్ నిధులతో బస్సు ను బహూకరించింది. మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి గురువారం కలక్టరేట్ ప్రాంగణం లో లాంఛనంగా బస్సు ను ప్రారంభించారు. ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు పనిముట్లు, ట్రాక్టర్ లను పంపిణీ చేశారు.

# జహీరాబాద్ నియోజకవర్గంలో కోహీర్ మండలం డిగ్వాల్ సబ్‌స్టేషన్ ఆకస్మిక సందర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావు.

### - ఈరోజు మండలం దిగ్వాల్ సబ్‌స్టేషన్‌కు ఆకస్మిక తనిఖీకి రావడం జరిగింది. హరీశ్ రావు కామెంట్స్



**సంగారెడ్డి,మార్చ్ 12,మన మహతి న్యూస్ :** గత కొద్దిరోజులుగా రైతులు ఎమ్మెల్యే మాణిక్యరావు గారికి, నాకు కూడా ఫోన్ చేసి కోహిర్‌లో విద్యుత్ సరఫరా బాగాలేదు, రోజుకు 5--6 సార్లు కరెంట్ ట్రిప్ అవుతుంది. రైతులకు వ్యవసాయానికి కేవలం 12 గంటల కరెంట్ మాత్రమే వస్తుంది. ఆ ఇచ్చిన 12 గంటల కరెంట్ నాలుగు సార్లు ట్రిప్ అవుతుందని వార్తలు పత్రికల్లో కూడా వచ్చాయి. రైతులు మాకు కూడా ఫోన్ చేసి చెబుతున్నారు.ఈరోజు అకస్మాత్తు తనిఖీల్లో దిగ్వాల్ 33/11 కెవి



సబ్‌స్టేషన్‌కు రావడం జరిగింది. ఇప్పుడే లాగ్‌బుక్ చూశాము. పదో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు త్రీఫేస్ కరెంట్ తీసేశారు. మళ్లీ 11వ తారీఖు ఎప్పుడు వచ్చిందంటే ఉదయం 3 గంటలకు త్రీఫేస్ కరెంట్ వచ్చింది. అంటే దాదాపు 11 గంటలు కరెంట్ తీసేశారు రైతులకు.ఇది నేను చెబుతున్నది కాదు, స్వయంగా మీ లాగ్‌బుక్ చెబుతున్న వివరాల ప్రకారం.
మిగతా 13 గంటలు చూస్తే ఎల్‌సి ఉన్నది, లైన్ బ్రేక్ అయిందంటున్నారు. అట్లా మళ్లీ ఐదుసార్లు పోతుంది. ఆ ఇచ్చిన 13 గంటల్లో కూడా కనీసం రోజుకు ఐదుసార్లు ట్రిప్ అవుతుంది. దానివల్ల పారని మడే పారుతుంది. వెనుక మడికి నీళ్లు అందని పరిస్థితి వస్తుందని రైతులు చాలా బాధపడుతున్నారు.రేవంత్ రెడ్డి గారు, నేను అసెంబ్లీలోనేమో 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని చెబుతున్నారు. మరి ఎక్కడ ఉంది 24 గంటల కరెంట్? లాగ్‌బుక్‌లో చూస్తే 13 గంటలు. మధ్యలో ఉన్న ఎల్‌సి, లైన్ బ్రేక్, ట్రిప్పులు ఇవన్నీ తీసేస్తే 12 గంటలు కరెంట్ కూడా రైతులకు రావడం లేదు. ఆ ఇచ్చిన 12 గంటల కరెంట్ నాలుగు సార్లు రైతులకు ట్రిప్ అవుతుంది.మాటల్లో 24 గంటలు, చేతల్లో వస్తుంది 12 గంటల కరెంట్ మాత్రమే.
రేవంత్ రెడ్డి నీకు రైతులంటే ఎందుకు అంత చిన్నచూపు?
ఆనాడు కేసీఆర్ గారి పాలనలో 24 గంటల కరెంట్ వస్తే, ఇవాళ కేవలం 12 గంటల కరెంట్ మాత్రమే వస్తుంది. ఇవాళ నువ్వు రైతులకు ఏం చేశావు? రైతులకు రైతుబంధు కొట్టినవ్, పంటల బీమా, ఆత్మీయ భరోసా కొట్టినవ్, బోనస్ పోయిన యాసంగికి ఇవ్వలేదు. రైతులకు కరెంట్ సరిగ్గా ఇవ్వడం లేదు. రైతుల్ని ఇవాళ ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తున్నావు రేవంత్ రెడ్డి?
ఇవాళ స్పష్టంగా దిగ్వాల్ సబ్‌స్టేషన్‌లో చూస్తే రైతులకు 12 గంటల కరెంట్ మాత్రమే వస్తుంది. ఇప్పటివరకు రైతుబంధు పడలేదు. పోయిన యాసంగి పంటలకు లేదు. వరంగల్‌లో వాన పరిహారం కూడా రెండు సంవత్సరాలుగా రావడం లేదు. రైతుల మీద ఎందుకు ఇంత చిన్నచూపు రేవంత్ రెడ్డి? రైతుల మీద ఎందుకు ఇంత పగడిపూట్టి సీఎం బట్టి విక్రమార్క గారు.. మీరు విద్యుత్ శాఖ మంత్రిగా అసెంబ్లీలో 24 గంటలు ఇస్తున్నామని చెప్పడం కాదు. సబ్‌స్టేషన్‌లో ఉండి మా గౌరవ ఎమ్మెల్యేలతో కలిసి అకస్మిక తనిఖీ చేస్తే 12 గంటలకు మాత్రమే వస్తుంది.బాధ కలిగించే అంశం ఏంటంటే, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు కేసీఆర్ గారు ఉన్నప్పుడు 4900కు వ్యవసాయ కనెక్షన్ ఇచ్చేవారు. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత డబుల్గా 9700 చేశారు. ఆరోజు 4900కి కనెక్షన్ ఇస్తే ఈరోజు 9700 ఎందుకు చేశారు?నువ్వు తగ్గిస్తావా? పెంచుతావా? మాటల్లో రైతు ప్రభుత్వం, చేతల్లో రైతు వ్యతిరేక ప్రభుత్వం. ఈరోజు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు కొత్త కలెక్షన్లకు డబుల్ ఫీజు పెంచినవు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. కనెక్షన్లు రిలీజ్ చేయడంలో కూడా ఆలస్యం జరుగుతుంది. స్టోర్‌లో మెటీరియల్ లేదు. రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు రైతుల మీదనే భారం పడుతుంది. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం లేదు. లో వోల్టేజ్ ఉన్నచోట అదనపు డీటీఆర్ పెట్టడంలో ప్రభుత్వం విఫలమైంది.
దిగ్వాల్ సబ్‌స్టేషన్ నుండి డిమాండ్ చేస్తున్నాం దమ్ముంటే 24 గంటల కరెంట్ ఇవ్వండి. లేదంటే చెంపలు వేసుకుని తప్పు అయిందని, మేము 24 గంటల కరెంట్ ఇవ్వలేము, 12 గంటలే ఇస్తాం అని చెప్పండి.నిజంగా 24 గంటలు కరెంట్ ఇచ్చేది ఉంటే రేపటి నుంచి రైతులకు 24 గంటలు కరెంట్ ఇవ్వాలని రైతాంగం తరఫున డిమాండ్ చేస్తున్నాం.ఎన్నికల ముందు మోసమే, ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత కూడా మోసమే.
మూడో డిస్కం పెట్టింది ఎందుకంటే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో కొత్త అప్పుల కోసం. ఉన్న బకాయిలన్నీ థర్డ్ డిస్కంకు ట్రాన్స్‌ఫర్ చేసి, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో అప్పు లేదని చూపించి మళ్లీ కొత్త అప్పులు తెచ్చే నాటకం ఆడుతున్నారు.డిస్కం ఎలా పనిచేస్తుంది అంటే --- ఒక గ్రామం ఉంటే అందులో ఇండ్లు ఒక వైపు , వ్యవసాయ బావులు ఒక వైపు. ఇది ప్రాక్టికల్‌గా జరిగే పని కాదు. కేవలం బ్యాంకులను, ఫైనాన్స్ కంపెనీలను మోసపుచ్చడానికి ఈ డిస్కం ఏర్పాటు చేశారు.ఇప్పటికే మీరు డిస్కంలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడం లేదు. 55 వేల కోట్లు డిస్కంలు అప్పుల్లో ఉన్నాయి.
దేశంలో ఎక్కడా లేని విధంగా డిస్కంలకు ఉచిత విద్యుత్ గానీ, 200 యూనిట్ల గానీ ప్రభుత్వం చెల్లించడం లేదు.
6 నెలల నుండి కొత్త మీటర్లు ఇవ్వడం లేదు.
రాష్ట్రవ్యాప్తంగా 19,647 మంది ఆర్టిజెన్స్ సమ్మె చేస్తున్నారు. వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వారికి మద్దతు ప్రకటిస్తున్నాం.చనిపోయిన ఆర్టిజెన్స్ పిల్లలకు వారి విద్యా అర్హతల ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఎన్పీడీసీఎల్‌లో అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.
రైతులకు ఎక్కడ కూడా 24 గంటల కరెంట్ రావడం లేదు. వస్తున్నది కేవలం 12 గంటల కరెంట్ మాత్రమే.నర్సాపూర్, మెదక్ సబ్‌స్టేషన్‌లో కూడా 12 గంటల కరెంట్ మాత్రమే వస్తుంది. ఇవాళ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తాలూకా కోహీర్ మండలం దిగ్వాల్ సబ్‌స్టేషన్‌లో కూడా 12 గంటల కరెంట్ మాత్రమే వస్తోంది.ఎందుకు రైతులంటే నీకు చిన్నచూపు? ఏ విషయంలో కూడా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు.టీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ గారి పాలనలో రైతుబంధు బరాబర్ ఇచ్చాం. కరోనా సమయంలో కూడా ఇచ్చాం. పెద్ద నోట్ల రద్దు సమయంలో కూడా ఇచ్చాం.కానీ రేవంత్ రెడ్డి నువ్వు రైతులను మోసం చేశావు, రైతులను దగా చేశావు.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం వెంటనే రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాలి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు విడుదల చేయాలి, ఇండ్లకు డబ్బులు కట్టిన వారికి వెంటనే మీటర్లు పెట్టాలి, రైతుబంధు వెంటనే విడుదల చేయాలి, ఆర్టిజెన్స్ అందరినీ రెగ్యులర్ చేయాలి అని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

# డా. నీలం ఇంజేటి పీహెచ్డీ కలిగి ఉన్నారు ఫార్మాస్యూటికల్ పరిశోధన

**సంగారెడ్డి, మార్చ్ 12,మన మహతి న్యూస్ :** ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని నీలం ఇంజెటిని డాక్టరేట్ వరించింది. 'ప్రయోగాత్మక జంతువులలో నాడీ సంబంధిత రుగ్మతలకు వ్యతిరేకంగా సంభావ్య మూలికల యొక్క న్యూరోప్రొటెక్టివ్ ప్రభావం' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ పరిశోధన అల్జీమర్స్ వ్యాధిని పరిష్కరించడంలో ఔషధ మొక్కల యొక్క న్యూరోప్రొటెక్టివ్ సామర్థ్యాన్ని అన్వేషించినట్టు తెలియజేశారు. సాంప్రదాయకంగా మూలికా వైద్యంలో ఉపయోగించే మొక్కలైన ఇండిగోఫెరా ప్రోస్ట్రాటా, లాంటానా కమారా యొక్క ఫైటోకెమికల్, చికిత్సా లక్షణాలపై ఈ అధ్యయనం దృష్టి సారించిందన్నారు.సిలికో మాలిక్యులర్ డాకింగ్, జీసీ-ఎంఎస్ విశ్లేషణ, ప్రయోగాత్మక జంతు అధ్యయనాలలో అధునాతనమైన పురోగతి ద్వారా, పరిశోధన అమిలాయిడ్-బీటా, ఎసిటైల్ కోలినెస్టెరేస్ తో సహా కీలకమైన అల్జీమర్స్ వ్యాధి లక్షణాలతో



మొక్కల నుంచి ఉత్పన్నమైన సమ్మేళనాల యొక్క ఆశాజనక పరస్పర చర్యలను ప్రదర్శించినట్టు వివరించారు. ప్రయోగాత్మక నమూనాలలో గణనీయమైన యాంటీఆక్సిడెంట్ కార్యకలాపాలు, జ్ఞాపకశక్తి, అభ్యాసంలో మెరుగుదల కూడా ఈ పరిశోధన ఫలితాలు తేల్చాయని, ఇది మొక్కల బలమైన న్యూరోప్రొటెక్టివ్ సామర్థ్యాన్ని వెల్లడిస్తోందన్నారు.ఈ మూలికా వనరులు అల్జీమర్స్ వ్యాధికి కొత్త చికిత్సా విధానాల అభివృద్ధికి దోహదపడతాయని, తదుపరి క్లినికల్ పరిశోధనలను ప్రోత్సహిస్తాయని అధ్యయనం సూచిస్తున్నట్టు తెలిపారు.డాక్టర్ నీలం సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై నూతన ప్రజాప్రతినిధులకు జిల్లా స్థాయి శిక్షణ







**జోగులాంబ గద్వాల జిల్లా:**
నేడు గద్వాల పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" పై నూతన కౌన్సిలర్లు మరియు సర్పంచ్‌లకు ఒకరోజు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) నర్సింగ్ రావు, మరియు ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ గారు పాల్గొన్నారు. శిక్షణలోని ముఖ్యాంశాలు99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాలు మరియు పట్టణాల సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని వివరించారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా మరియు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు, ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు, మండలాల సర్పంచ్‌లు మరియు కౌన్సిలర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సేవలో భాగస్వాములవుదాం – ప్రగతి పథంలో పయనిద్దాం!

## కాలువల శుభ్రతతో ప్రజారోగ్యం -- సర్పంచ్ జర్పుల దేవి



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్ నగర్ కాలనీ గ్రామపంచాయతీలో 99 రోజుల ప్రజా పాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా కొమరయ్య కాలనీలో డ్రైనేజీ కాలువలను సర్పంచ్ జర్పుల దేవి ఆధ్వర్యంలో శుభ్రపరిచారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మురుగు నీటిని తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల సంధ్య, వార్డు మెంబర్ పడాల రమ, గ్రామపంచాయతీ కార్యదర్శి చింతల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేషస్పందన

**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట**
ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు ఫోన్ ద్వారా తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. వాటిని చట్టం ప్రకారం పరిష్కరించేందుకు కృషి చేస్తామని బాధితులకు భరోసా కల్పించారు. మొత్తం 21 మంది ఫోన్ చేసి తమ సమస్యలను వివరించారని ఎస్పీ తెలిపారు. సమస్యలను పోలీస్ అధికారులకు చెప్పినట్లు పేర్కొన్నారు.




# కీసరలో అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణం!

**- ప్రధానరహదారి పక్కనే భారీ షెడ్డు.. నిమ్మకు నీరెత్తిన టౌన్ ప్లానింగ్**
**- మామూళ్ళ మత్తులో అధికారులు జోగుతున్నారా? అని స్థానికుల బహిరంగ విమర్శలు**
**- తక్షణమే కూల్చివేయకుంటే కలెక్టర్ 'ప్రజావాణి'కి వెళ్తామని హెచ్చరిక**






**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ కీసర, మార్చి 12** చట్టాన్ని రక్షించాల్సిన అధికారుల ముక్కు ముందే చట్టం ఉల్లంఘనకు గురవుతోంది. కీసర సర్కిల్ కార్యాలయానికి అత్యంత సమీపంలో, ప్రధాన రహదారి పక్కనే ఎటువంటి అనుమతులు లేని ఒక భారీ అక్రమ షెడ్డు నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. పగలు, రాత్రి తేడా లేకుండా పనులు జరుగుతున్నా, పర్యవేక్షించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు 'తెలియనట్లు' నటిస్తుండటంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. చూడలేని టౌన్ ప్లానింగ్:ప్రధాన రహదారిపై వెళ్లే ప్రతి ఒక్కరికీ కనిపిస్తున్న ఈ భారీ నిర్మాణం, కీసర టౌన్ ప్లానింగ్ అధికారులకు మాత్రం కనిపించకపోవడం వెనుక పెద్ద 'కథే' ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ ప్రజలు చిన్న ఇల్లు కట్టుకుంటే చాలు, వాలిపోయే అధికారులు.. ఇంత భారీ షెడ్డు నిర్మిస్తుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల ఉదాసీనత చూస్తుంటే, ఈ అక్రమ నిర్మాణానికి వారి పరోక్ష సహకారం లేదా 'మామూళ్ళ' మత్తు ఉందా అనే అనుమానాలను స్థానికులు బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాం:ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించేలా ఉన్న ఈ అక్రమ నిర్మాణంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే నిర్మాణ పనులను నిలిపివేసి, అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో, ఈ వ్యవహారంపై ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్‌కు 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని స్థానిక ప్రజలు హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి వాకిటి శ్రీహరి

**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ నియోజకవర్గం. మంత్రి వాకిటి శ్రీహరి మానవత్వం చాటుకున్నారు. బెంగళూరు జాతీయ రహదారి శంషాబాద్ పాలమాకుల దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. అటుగా వెళుతున్న మంత్రి వాకిటి శ్రీహరి తన కాన్వాయ్ ఆపి డెడ్ బాడీలను ఆస్పత్రికి తరలించి ట్రాఫిక్ను క్లియర్ చేయించారు. మంత్రి శ్రీహరి చేసిన పనితీరుపై ప్రశంసలు వస్తున్నాయి.




## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ సుడిగాలి పర్యటన

**మన మహతి న్యూస్ ఖమ్మం**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. రాహుల్ ჯსიდ ఆదేశాల మేరకు గిరిజన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు.
ఒకే రోజులో కిన్నెరసాని గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ హోదాలో కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ను సందర్శించి హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, మంచి మార్కులు సాధించాలని ప్రోత్సహించారు. ఇక భద్రాచలం గిరి మార్ట్ను శ్రీరామనవమి కంటే ముందే ప్రారంభించేందుకు ఈఈ బృందం కసరత్తు చేస్తోంది. షెడ్ నిర్మాణం, మరమ్మతులు, పెయింటింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. తదుపరి కామేపల్లి మండలంలో రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అలాగే ఖమ్మం జిల్లా కేంద్రంలోని మహిళా మార్ట్ ఖమ్మంను సందర్శించి గిరి మార్ట్ నిర్వహణపై సలహాలు తీసుకున్నారు. భద్రాచలం గిరి మార్ట్‌ను మహిళా మార్ట్‌గా అభివృద్ధి చేసి విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## మాజీ మంత్రి హరీశ్ రావును కలిసి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేసిన టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (JAC) నాయకులు



ఆర్టీసీ కార్మికుల పక్షాన అసెంబ్లీలో గళమెత్తుతానని స్పష్టం చేసిన హరీశ్ రావు
కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన హరీశ్ రావు

# మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.






**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ మార్చ్ 12 ప్రతినిధి :-**
జాతీయ మహిళా కమీషన్ కు దేశ నలుమూలల నుండి ఎన్నో ఫిర్యాదులు అందుతాయని, వారందరు ఢిల్లీ వరకు రాలేరని, ఈ మహిళ జన్ సున్వాయ్ కార్యక్రమం ద్వారా మహిళల సమస్యలను పరిష్కరించడానికి జాతీయ మహిళా కమీషన్ మీ చెంతకే వచ్చిందని జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్ అన్నారు. గురువారం మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డిజిపి చారుసిన్హా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, మల్కాజిగిరి సిపి అవినాష్ మహంతి, ఫ్యూచర్ సిటి కమీషనర్ సుధీర్ బాబు, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ ( ఎన్ సి డబ్ల్యూ) ద్వారా జరుగుతున్న ఈ 'మహిళా జన్ సున్వాయ్' (ప్రజా విచారణ) కార్యక్రమానికి మల్కాజిగిరి, హైదరాబాద్ యంత్రాంగం అంతా ముందుకు వచ్చి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ మహిళా కమిషన్ మరియు స్థానిక యంత్రాంగం కలిసి పనిచేస్తే, మహిళల సమస్యలకు ఖచ్చితంగా త్వరగా న్యాయం జరుగుతుందన్నారు. దేశం నలుమూలల నుండి మాకు ఎన్నో ఫిర్యాదులు అందుతుంటాయని, కానీ చాలా మంది మహిళలు ఢిల్లీ వరకు రాలేరని, అందుకే మేమే వారి వద్దకు వెళ్లాలని నిర్ణయించుకొని 'జాతీయ మహిళా కమిషన్ మీ చెంతకు' అనే ఈ కార్యక్రమం ప్రారంభించి ఇప్పటివరకు మేము దాదాపు 100 జన సున్వాయ్ కార్యక్రమాలను పూర్తి చేశామన్నారు. మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మేము ఒకేసారి దేశవ్యాప్తంగా సుమారు 500 జిల్లాల్లో ఈ విచారణలు నిర్వహించాలని నిర్ణయింకొని, దీని ద్వారా సుమారు 15 నుండి 20 వేల కేసులను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రోజు ఇక్కడ కూడా చాలా మంది మహిళలకు న్యాయం జరుగుతుందని, వారు సంతోషంగా ఇంటికి వెళ్తారని ఆశిస్తున్నానన్నారు. మల్కాజిగిరి సిపి ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30 కేసుల హియరింగ్ జరిగిందని, అతి త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి ఎంఆర్ఓ సీతారాం, డిడబ్ల్యూఓ శారద, డిఆర్డిఓ సాంబశివరావు, డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరి, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ, జిల్లా హౌజింగ్ అధికారి రమణమూర్తి, పోలీస్ పాల్గొన్నారు....



## తిరువూరు తాసిల్దారుగా నూతన బాధ్యతలు చేపట్టి - అనంతరం శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసిన - పి.వైకుంఠ రావు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.13**
తిరువూరు నూతన తాసిల్దారు గా బాధ్యతలు చేపట్టి అనంతరం తిరువూరు శాసనసభ్యుల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసిన తాసిల్దార్ పి.వైకుంఠ రావు ఆయన తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఏవోగా చేస్తున్న వైకుంఠరావును ఉన్నతాధికారుల ఉత్తర్వుల జారీ మేరకు తిరువూరు తాసిల్దారుగా నియమించిన నేపథ్యంలో నూతన బాధ్యతలు చేపట్టారు.



# ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేలా అధికారుల సమన్వయంతో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వార్డ్ మెంబెర్స్ కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ మార్చ్ 12 ప్రతినిధి :-** గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై నూతన మున్సిపల్ ఛైర్పర్సన్స్, కౌన్సిలర్లు, అధికారులకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ రెవిన్యూ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ చంద్రవతి, ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెంటింగ్ ఛైర్మన్ నిర్సింహయాదవ్, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ కమీషన్ సభ్యులు జైపాల్ రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి ప్రారంభమైనఈ కార్యక్రమం జూన్ 12 వరకురాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో 5 స్థాయిలలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా ఒ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో 10 థీమ్స్ గురించి కలెక్టర్ వివరించారు. కీలకమైన ప్రజా సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎంపిక, అర్హతలు పరిశీలించి అధికారులు క్లుప్తంగా వివరంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. 99 రోజులపాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం విద్యా, వైద్య, వ్యవసాయం, మహిళ యువత సంక్షేమం పర్యావరణం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాల పై తమ తమ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రముల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పోలీస్, రవాణ, ట్రాఫిక్, ఆర్టీసి శాఖల తరపున డ్రగ్స్ నియంత్రణ, రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వ్యర్థ పదార్థాలను అడవులలో వేయకుండా అడవులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, మొక్కలను విరివిగా నాటుతూ ప్రకృతిని కాపాడాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రూపొందించిన పాటలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఛైర్మన్లు, వార్డు మెంబర్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు...

## సిపిఐ జాతీయ కార్యదర్శిని కలిసిన వనపర్తి జిల్లా నేతలు. పార్టీ పరిస్థితిపై ఆరా



**మన మహతి న్యూస్ ప్రతినిధి.** సిపిఐ జాతీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణను వనపర్తి సిపిఐ జిల్లా నేతలు కలిశారు. గోపాల్పేట మండల కేంద్రంలో ఈనాడు విలేఖరి జయచంద్రుని తల్లి అనసూయమ్మ ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నేతలు గోపాల్పేటలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో పార్టీ పరిస్థితి, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పోటీ ఫలితాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై పోరాటం ద్వారా పార్టీని విస్తరించి పటిష్టం చేయాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, నియోజకవర్గ కార్యదర్శి రమేష్, జిల్లా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, సిపిఐ వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ పాల్గొన్నారు.

## సన్న వరి సాగు, సమగ్ర వ్యవసాయంపై రైతులకు శిక్షణ



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలంలోని గట్టుమళ్ల రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు సన్న వరి సాగు మరియు సమగ్ర వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సన్న వరి సాగు పద్ధతులు, సమగ్ర వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే రైతులు మంచి దిగుబడులు పొందవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భరత్, మండల వ్యవసాయ అధికారి కరుణామయి, ఏఈఓలు లత, నవ్య, పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా నరేష్ జన్మదిన వేడుకలు.





**శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ మార్చ్ 12** – శేర్లింగంపల్లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ అనుచరుడు నరేష్ జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు శాలువా తో సత్కారించి కేక్ కట్ చేసి నరేష్ కి అభినందించారు, ఆయురారోగ్యాలతో పాటు భవిష్యత్తు ఉండాలని మరింత కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ ( టీంకు ), పవన్, అంబు, నాగరాజు, పిల్లి అనిల్, సాయి,పలువురు కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## ముప్పికుంట గ్రామంలో తాళ్ల ఆంద్రియకు - ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన శాసనసభ్యులు కొలికపూడి

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 13**



తిరువూరు మండలం,ముప్పికుంట్ల గ్రామంలో తాళ్ల ఆంధ్రయ కు 30,786/- రూపాయలు విలువ గల ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి వారి ఇంటి వద్దకే వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ, పట్టణ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునుకోళ్ల గ్రామంలో కర్నాటి అనంతరామిరెడ్డికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ అందించిన శాసనసభ్యులు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 13**

తిరువూరు మండలం, మునుకుళ్ళ గ్రామంలో కర్నాటి అనంతరామిరెడ్డి కి 43,727/- రూపాయలు విలువ గల ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి వారి ఇంటి వద్ద అందజేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు లబ్ధిదారుని ఇంటి వద్దకే వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని చెక్కును పంపిణీ చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో ఖర్చు పెట్టుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ లబ్దిదారుడు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ, పట్టణ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు తిరువూరు రూరల్ మరియు పట్టణంలో పర్యటించి పంపిణీ చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు వివరాలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 13**

తిరువూరు మండలంలో రూరల్ మరియు పట్టణంలో పర్యటించి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

తిరువూరు మండలంలో గ్రామాల వివరాలు;
అక్కపాలెం,మునుకుళ్ళ, ఎర్రమాడు,వావిలాల,
ముప్పికుంట్ల,గానుగపాడు,
జి.కొత్తూరు,లక్ష్మీపురం.
మొత్తం గ్రామాల సంఖ్య: 8,
మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కుల సంఖ్య: 8,
మొత్తం చెక్కుల అమౌంటు: 3,61,587/- రూపాయలు.
తిరువూరు పట్టణంలో వార్డుల వివరాలు:
14.వ వార్డు, 8.వ వార్డు, 4.వ వార్డు, 1.వ వార్డు.
మొత్తం వార్డుల సంఖ్య,4,
మొత్తం చెక్కుల సంఖ్య,4,
మొత్తం అమౌంట్,1,54,301/- రూపాయలు.





# సామ్రాజ్యవాదం అంతంతోనే ప్రపంచం మనుగడ..!



**కారేపల్లి:** ప్రపంచం మనుగడ సాగించాలంటే అమెరికన్ సామ్రాజ్యవాదం అంతం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ అన్నారు. సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ సమావేశం గురువారం కొండబోయిన ఉమాపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ అమెరికా -- ఇజ్రాయిల్ అనేక అబద్దాలతో అన్యాయంగా ఇరాన్‌పై యుద్ధం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇతర దేశాల సంపదను కొల్లగొట్టడం కోసం అమెరికా సాగిస్తున్న అధిపత్య యుద్ధమని సత్యనారాయణ తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని ఆయిల్ నిల్వలపై పెత్తనం కోసం అమెరికా -- ఇజ్రాయిల్ భద్రత పేరుతో చేస్తున్న యుద్ధం భవిష్యత్తులో అనేక అనర్థాలకు, అనేక ఉగ్రవాద సంస్థలు పుట్టుకకు దారితీసి, ప్రపంచ శాంతికి విఘాతం కలుగనుందని ఆయన వెల్లడించారు. సామ్రాజ్యవాదం మనుగడలో ఉంటే ప్రపంచ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని, దోపిడీ పెరుగుతుందని సత్యనారాయణ పేర్కొన్నారు. సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా అలీన విధానంతో పోరాడాల్సిన భారతదేశం.. సామ్రాజ్యవాదులకు లొంగిపోయిందని మోడీని ఆయన దుయ్యబట్టారు. పశ్చిమాసియాల యుద్ధం భారతదేశంతో పాటు ప్రపంచంపై అనేక ప్రభావాలు చూపిస్తున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం చలనం లేని విధంగా వ్యవహరిస్తున్నదని సత్యనారాయణ విమర్శించారు. యుద్ధం పర్యావసానంగా వంట గ్యాస్, పెట్రోల్, డీజీల్ వంటి నిత్యావసరాల కొరత ఏర్పడి ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని నుండి దృష్టి మరల్చడానికి కులమత, ప్రాంతీయ విభేదాలు సృష్టించి.. విభజించు పాలించు విధానాన్ని బీజేపీ అమలు చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల విస్మరించి, పేదలకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేకంగా విధానాలపై ప్రజా ఉద్యమాలను నిర్మించాలని.. అదే కమ్యూనిస్టుల ప్రస్తుత కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా మారావు, నాయకులు తలారి దేవప్రకాష్, మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, కేసగాని ఉపేందర్, యనమనగండ్ల రవి, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com